హిందూ శ్మశానవాటిక స్థలాన్ని అప్పగిస్తాం

మచ్చబొల్లారంలో హిందూ శ్మశానవాటిక స్థలాన్ని పరిశీలిస్తున్న తహసీల్దార్ హేమమాలిని

మల్కాజిగిరి,మార్చి26:హిందూ శ్మశానవాటిక స్థలాన్ని గుర్తించి అప్పగిస్తామని హైడ్రా తహసీల్దార్ హేమమాలిని అన్నారు. బుధవారం మచ్చ బొల్లారంలోని వివాదాస్పదమైన హిందూ శ్మశానవాటిక స్థలాన్ని అధికారులతో కలిసి ఆమె పరిశీలించారు. ఈ సందర్భంగా హేమమాలిని మాట్లాడుతూ కొన్ని రోజులుగా హిందూ శ్మశానవాటిక స్థలాన్ని సర్వే చేయించి భూమి కేటాయించేలా రికార్డులను పరిశీలించి న్యాయం చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో డీసీ శ్రీనివాస్ రెడ్డి, కార్పొరేటర్ శాంతిశ్రీనివాస్ రెడ్డి, ఉదయ్, ప్రకాష్, కవిత, రమేష్, అనిల్‌కిశోర్, పరమేష్, పవన్, చరణ్‌గిరి తదితరులు పాల్గొన్నారు.

ఓటీఎస్‌ను వినియోగించుకోవాలి

బోడుప్పల్/జవహర్‌నగర్/మేడ్చల్ కలెక్టరేట్, మార్చి 26 : ఆస్తి పన్ను బకాయిదారులు వన్ టైం సెటిల్‌మెంట్(ఓటీఎస్)ను వినియోగించు కోవాలని దమ్మాయిగూడ మున్సిపాలిటీ కమిషనర్ నాగమణి, జవహర్‌నగర్ కమిషనర్ ఎన్ వసంత ,బోడుప్పల్ కార్పొరేషన్ కమిషనర్ శైలజ ఒక ప్రకటనలో కోరారు. 2024-25 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి పట్టణ స్థానిక సంస్థల్లో వన్ టైమ్ సెటిల్‌మెంట్ కింద ఆస్తి పన్ను వడ్డీ బకాయిల్లో 90% రాయితీ ఇస్తూ సీడీఎంఏ నుంచి ఉత్తర్వులు జారీ అయ్యాయని తెలిపారు. బకాయిదారులు మున్సిపల్ కార్యాలయానికి వచ్చి రాయితీపై పన్ను చెల్లించాలని కోరారు.

పేద ముస్లింలకు సామగ్రి పంపిణీ

కాప్రా: నిరుపేద ముస్లింలు రంజాన్ పండుగ జరుపుకునేందుకు బియ్యం, పండుగ సామగ్రి పంపిణీ చేయడం అభినందనీయమని కాప్రా ఈద్గా అధ్యక్షుడు, ఉప్పల్ బీఆర్ఎస్ మైనార్టీ సెల్ ఇన్‌చార్జి ఎంకే. బద్రుద్దీన్ అన్నారు. రంజాన్ పండుగ పురస్కరించుకొని జమాతే ఇస్లామీ కాప్రా ఏఎస్‌రావు నగర్ అధ్యక్షుడు అబ్దుల్ హమీద్ పక్షాన నిరుపేద ముస్లింలకు కాప్రా ఖదీమ్ జామే మజీదు కమిటీ సమక్షంలో పండు సామగ్రిని పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి కాప్రా ఈద్గా కమిటీ అధ్యక్షులు బద్రుద్దీన్ ముఖ్యఅతిథిగా విచ్చేసి తన చేతుల మీదుగా పేద ముస్లింలకు రంజాన్ పండుగ సామాగ్రిని అందజేశారు. ఖాజా పట్వారి, ఎండి గౌస్, సలీం బాయ్, మక్బూల్,షఫీ పాల్గొన్నారు.

పేద ముస్లింలకు సాహగ్రిని పంపిణీ చేస్తున్న దృశ్యం

రంజాన్‌ను ప్రశాంతంగా జరుపుకోవాలి

ముస్లిం మత పెద్దలకు చెక్కులను పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి కార్పొరేటర్ పన్నాల దేవేందర్ రెడ్డి

ఇఫ్తార్ విందు చెక్కులను పంపిణీ చేసిన ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి

మల్లాపూర్, మార్చి 26 : రంజాన్ పండుగను ముస్లింలు ప్రశాంతంగా జరుపుకోవాలని ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి సూచించారు. రంజాన్ పండుగను పురస్కరించుకొని రాష్ట్ర ప్రభుత్వం ఇఫ్తార్ విందుకోసం విడుదల చేసిన రూ. 2లక్షల చెక్కులను ముస్లిం మత పెద్దల సమక్షంలో మల్లాపూర్ డివిజన్ పరిధిలోని ఆరు మసీదులకు బుధవారం ఉప్పల్ ఎమ్మెల్యే బండా రి లక్ష్మారెడ్డి కార్పొరేటర్ దేవేందర్‌రెడ్డితో కలిసి పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు ఎండీబాషిత్ ఖాన్, ఎండీఅల్తాఫ్, ఎండీ మునీర్, ఎండీ అక్బర్, ఉస్మాన్ ఈగని మసీద్ అధ్యక్షుడు ఎండీ జాకీర్ అలీ, మసీద్ ఈ జమాల్ అధ్యక్షుడు ఎండీ నయీమ్, జమా మసీద్ అధ్యక్షుడు ఎండీ హబీబ్ ఖాన్, జనరల్ సెక్రటరీ ఎండీ హఫీజ్, జమా మసీద్ ఈ అష్రఫ్ అధ్యక్షుడు ఎండీ హుస్సేన్, జనరల్ సెక్రటరీ ఎండీ ఖాసిం, మహ్మదీయ మసీద్ అధ్యక్షుడు ఎండీ అక్బర్, ఈద్గా మసీద్ అధ్యక్షుడు ఉమర్, ముస్లిం పెద్దలు పాల్గొన్నారు.

ఎమ్మెల్యే బండారి ప్రత్యేక పూజలు

మీర్‌పేట్ హెచ్‌బీకాలనీ డివిజన్ పరిధిలోని సంతాన వేణుగోపాలస్వామి ఆలయ బ్రహ్మోత్సవాల్లో ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి, కార్పొరేటర్ జె. ప్రభుదాస్,మాజీ కార్పొరేటర్ జి. శ్రీనివాస్ రెడ్డితో కలిసి బుధవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ సభ్యులు ఎమ్మెల్యే,కార్పొరేటర్‌ను సత్కరించారు. ఈ కార్యక్రమంలో నాయకులు ప్రవీణ్ ముదిరాజ్, జంపాల్ రెడ్డి, మల్లారెడ్డి, మురళి చారి, నరేందర్, తదితరులు పాల్గొన్నారు.

బాలుడు నిహాన్ష్‌కు ఎమ్మెల్యే దీవెనలు

మల్లాపూర్‌లో జరిగిన ఉప్పల్ ఎమ్మెల్యే వ్యక్తిగత సహాయకుడు (పీఏ)ఆలేటి రమేశ్ కుమారుడు నిహాన్ష్ మొదటి పుట్టినరోజు వేడుకలకు ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి హాజరై నిహాన్ష్‌ను దీవించారు. నియోజకవర్గానికి చెందిన పలువురు ప్రజా ప్రతినిధులు, నాయకులు ఈ కార్యక్రమానికి హాజరయ్యారు.

నిహాన్ష్ పుట్టినరోజు వేడుకల్లో పాల్గొని బాలుడిని దీవిస్తున్న ఎమ్మెల్యే

శివాలయ పునర్నిర్మాణానికి సహకారం

రామంతాపూర్: చిలుకానగర్ శివాలయం పునర్నిర్మాణానికి సహకారం అందిస్తామని ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి స్పష్టం చేశారు. బుధవారం చిలుకానగర్‌లోని శివాలయంలోపునర్మిర్మాణ పనులను కార్పొరేటర్ బన్నాల గీతా ప్రవీణ్ ముదిరాజ్‌తో కలిసి ఆయనపరిశీలించారు.అనంతరం ఆలయం నిర్మాణ పనులు పూర్తి అయ్యే వరకు సహకారం అందిస్తామన్నారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ అధ్యక్షులు దాసరి కృష్ణ,బీఆర్ఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యే బండారిని కలిసిన పలువురు

కాప్రా: సైనిక్‌పురి పార్కులోని సమస్యలను పరిష్కరించాలని కోరతూ బుదవారం ఉప్పల్ ఎమ్మెల్యే బండారి బండారి లక్ష్మారెడ్డిని సైనిక్‌పురి సీనియర్ సిటిజన్ వాకర్స్ అసోసియేషన్ ప్రతినిధులు సైనిక్‌పురిలోని ఎమ్మెల్యే నివాసంలో మర్యాదపూర్వకంగా కలిశారు.

నూతనంగా ఏర్పాటైన రెడ్డి కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ కార్యవర్గ సభ్యులు సైనిక్ పురిలోని ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి నివాసంలో బుధవారం కలిశారు. ఈ సందర్భంగా వారిని ఎమ్మెల్యే అభినందించారు.ఈ సందర్భంగా వారు రెడ్డి కాలనీ అసోసియేషన్ అభివృద్ధికి చర్యలు తీసుకోవాలని వారు ఎమ్మెల్యేను కోరారు.

కాప్రా: మాజీ ఎంపీ, దివంగత బొమ్మగాని ధర్మ బిక్షం వర్ధంతిని సిసిపిఐ ఉప్పల్ నియోజకవర్గ సమితి ఆధ్వర్యంలో ఈసీఐఎల్ లోని నీలం రాజశేఖర్ రెడ్డి భవన్లో నిర్వహించారు. ధర్మబిక్షం చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు.

శామీర్‌పేట: బొమ్మగాని ధర్మ బిక్షం వర్ధంతి సందర్భంగా బుధవారం మూడుచింతలపల్లి మండలం కేశవరంలో సీపీఐ మండల నాయకుడు తప్పట్ల రాములు గౌడ్ తదితరులు ఆయన చిత్రపటానికి నివాళులర్పించారు.

బొమ్మగాని ధర్మ భిక్షంకు ఘన నివాళి

జవహర్‌నగర్: కామ్రేడ్ ధర్మభిక్షం వర్ధంతిని పురస్కరించుకొని కాప్రా సీపీఐ పార్టీ అధ్యక్షుడు దర్శనం యాదగిరి ఆధ్వర్యంలో జవహర్‌నగర్ కార్పొరేషన్ గిరిప్రసాద్‌నగర్ సీపీఐ పార్టీ కార్యాలయంలో ఆయన చిత్రపటానికి సీపీఐ మేడ్చల్ జిల్లా ప్రధాన కార్యదర్శి తోటపల్లి శంకర్ హాజరై నివాళులర్పించారు.

ధరణిలో పెండింగ్ దరఖాస్తులను క్లియర్ చేయాలి

నిర్మాణంలో ఉన్న మూడుచింతలపల్లి తహసీల్దార్ భవనాన్ని సందర్శిస్తున్న అదనపు కలెక్టర్ విజయేందర్‌రెడ్డి.

శామీర్‌పేట,మార్చి 26: ధరణిలో పెండింగ్‌లో ఉన్న దరఖాస్తులను వెంటనే పరిష్కరించాలని జిల్లా అదనపు కలెక్టర్ విజయేందర్‌రెడ్డి ఆదేశించారు.మూడుచింతలపల్లి తహసీల్దార్ కార్యాలయాన్ని బుధవారం సందర్శించి రికార్డులను పరిశీలించారు. ధరణిలో పెండింగ్ ఫైల్స్ వివరాలను అడిగి తెలుసుకొన్నారు. మండల పర్యటనలో ఉన్న ఆయన నూతనంగా నిర్మిస్తున్న తహసీల్దార్ కార్యాలయాన్ని సందర్శించారు. నిర్మాణ పనులు, ఫర్నిచర్, భవన ప్రారంభోత్సవం విషయాలపై తహసీల్దార్ అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో తహసీల్దార్‌వెంకట నర్సింహారెడ్డి,సిబ్బంది ఉన్నారు.

అనురాగ్‌లో ఎన్ఎస్ఎస్ జిల్లా స్థాయి ఉత్సవ్

మేడ్చల్,మార్చి26:పోచారం మున్సిపాలిటీ అనురాగ్ యూనివర్సిటీలో బుధవారం ఎన్ ఎస్ ఎస్ జిల్లా స్థాయి యువ ఉత్సవ్ కార్య క్రమం నెహ్రూయువ కేంద్ర సంఘటన ఆధ్వ ర్యంలో జరిగింది. ఈ కార్యక్రమంలో కాంపి టీషన్స్ కల్చరల్స్ యంగ్ రైటర్స్ సైన్స్ మేళా, యంగ్ ఆరిస్ట్,డిక్లేమేషన్,ఫొటోగ్రఫీ కార్యక్రమం వంటి పలు విభాగాల్లో జిల్లా స్థాయి పోటీలను నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థుల ప్రతిభను ప్రోత్సహిస్తూ బహుమ తులను ప్రదానం చేశారు. కార్యక్రమానికి జిల్లా ఉపాధి కల్పన అధికారి రాధ,యూత్ ఆఫీసర్ ఐసయ్య,ప్రోగ్రాం కోఆర్డినేటర్ డాక్టర్ సి. మల్లేశ,అసోసియేట్ డీన్ డాక్టర్ కె. శ్రీనివాస చలపతి,ఎన్ఎస్ఎస్ ప్రతినిధులు పాల్గొన్నారు.

కార్యక్రమంలో మాట్లాడుతున్న జిల్లా ఉపాధి కల్పన అధికారి రాధ.

అవుషాపూర్‌లో పోస్టాఫీస్ ప్రారంభం

ఘట్‌కేసర్, మార్చి 26: ప్రజలకు మరింత దగ్గరగా పోస్టల్ సేవలు అందించేందుకు గాను అవుషాపూర్‌లో నూతన పోస్టాఫీస్‌ను ప్రారంభిస్తున్నట్లు సీనియర్ సూపరింటెండెంట్ ఆఫ్ పోస్టాఫీస్ సుబ్రమణ్యం తెలిపారు. ఘట్‌కేసర్ మున్సిపాలిటీ అవుషాపూర్ గ్రామంలో నూతనంగా ఏర్పాటు చేసిన పోస్టాఫీసును బుధవారం ఆయన ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ ఏనుగు కావేరి మచ్చేందర్ రెడ్డి, మాజీ మున్సిపల్ చైర్పన్ పావనీజంగయ్య యాదవ్,డిప్యూటీ సుపరింటెండెంట్ శ్రీనివాస్, ఏఎస్పీ విష్ణు జ్యోతి, అసిస్టెంట్ సుపరింటెండెంట్ వెంకన్న, పోస్టుమాస్టర్ శ్రీశైలం, సుధాకర్ రెడ్డి, మాజీ సర్పంచ్ రమేశ్‌గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

అవుషాపూర్‌లో పోస్టాఫీసును ప్రారంభిస్తున్న సుబ్రహ్మణ్యం, సుదర్శన్ రెడ్డి

మత సామరస్యానికి ప్రతీక ఇఫ్తార్ విందు

ఘట్‌కేసర్‌లో జరిగిన ఇఫ్తార్ విందులో పాల్గొన్న మాజీ మంత్రి,ఎమ్మెల్యే మల్లారెడ్డి

ఘట్ కేసర్, మార్చి 26: మతసామరస్యానికి ప్రతిక ఇఫ్తార్ విందు అని మాజీ మంత్రి, మేడ్చల్ ఎమ్మెల్యే చామకూర మల్లారెడ్డి అన్నారు. ఘట్‌కేసర్ పట్టణంలోని జమా మసీదు వద్ద బుధవారం సాయంత్రం జరిగిన ఇఫ్తార్ విందులో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయ న మాట్లాడుతూ కేసీఆర్ ప్రభుత్వ హ యాంలోనే ముస్లింలకు ప్రత్యేక నిధులను కేటాయించి అభివృద్ధి చేసినట్లు తెలిపారు. నియోజకవర్గంలోని అన్ని గ్రామాల్లో మసీదులకు తన సొంత నిధులను కేటాయించి అభివృద్ధి పరిచినట్లు తెలిపారు. హిందూ ముస్లింలు ఐక్యతతో సోదరభావంతో జరుపుకోవాలని సూ చించారు. ఈ సందర్భంగా ప్రార్థనలు జరిపి ముస్లింలకు పండ్లను తినిపించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ అధ్యక్షుడు బండారు శ్రీనివాస్ గౌడ్, ప్రధాన కార్యదర్శి పన్నాల కొండల్ రెడ్డి, మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ పలుగుల మాధవరెడ్డి, చందుపట్ల ధర్మారెడ్డి, బండారి ఆంజనేయులు, బీఆర్ఎస్ మేడ్చల్ జిల్లా సోషల్ మీడియా కన్వీనర్ ఎండీ సిరాజ్, అన్ను బాయి పాల్గొన్నారు.

ఇఫ్తార్ విందులో బీ ఆర్ ఎస్ నాయకులు

రామంతాపూర్: నాచారం రాఘవేంద్రనగర్‌లోని మసీదులో బుధవారం ఏర్పాటుచేసిన ఇఫ్తార్ విందులో బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు సాయి జెన్ శేఖర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ముస్లింలకు సాయి జెన్ శేఖర్ ముందస్తు రంజాన్ శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులతో పాటు ముస్లింలు పాల్గొన్నారు.

పోటీ ప్రపంచంలో విద్యార్థులు రాణించాలి

మల్కాజిగిరి, మార్చి 26: పోటీ ప్రపంచంలో విద్యార్థులు రాణించాలని ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి అన్నారు. బుధవారం మల్కాజిగిరిలోని ప్రభుత్వ స్కూల్ విద్యార్థులు శాసన సభ వ్యవహారాలను తెలుసుకోవడానికి అసెంబ్లీకి వెళ్లారు. ఈ కార్యక్రమంలో నాయకులు బాగ్యానందరావు, కిరణ్‌కుమార్, వంశీముదిరాజ్, ఉస్మాన్, సంతోష్ గుప్త, మారుతి, ప్రసాద్, దుర్గేష్, స్వామి, జంగయ్య, నాగరాజు, కాశీనాథ్, గణేష్, శీను, దినేష్, నవాబ్ పాల్గొన్నారు.

జలమండలి డీజీఎంకు వినతి

కాప్రా: సర్కిల్ పరిధి జమ్మిగడ్డ బీజేఆర్‌నగర్ కాలనీ, రోడ్ నంబర్ 19లో తాగునీటి సమస్యను పరిష్కరించాలని కోరుతూ కాలనీవాసులు హౌ సింగ్ బోర్డు కాలనీ, కైలాసగిరిలోని జలమండలి డిప్యూటీ జనరల్ మేనేజర్ సతీశ్‌కు వినతి పత్రం అందజేశారు. అప్పటికే ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి ఈ సమస్యపై మాట్లాడి ఉండడంతో డీజీఎం సానుకూలంగా స్పందించి వెంటనే తగిన చర్య లు తీసుకోవాలని సంబంధిత క్షేత్రస్థాయి అధికారులకు ఆదేశించారు. ఈ కార్యక్రమంలో బీజేఆర్ కాలనీవాసులు పాల్గొన్నారు.

29న తైబజార్ వేలం పాట

మేడ్చల్ కలెక్టరేట్, మార్చి 26: ఈనెల 29న నాగారం మున్సిపాలిటీ తైబజార్ వేలం పాటు నిర్వహించనున్నట్టు కమిషనర్ భాస్కర్ రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. తైబజార్ బహిరంగ వేలం పాటను ఈనెల 29న మధ్యాహ్నం 12.30 గంటలకు జరుగుతుందన్నారు. వేలం పాటలో పాల్గొనే వారు రూ.2 లక్షల ధరావత్తును మున్సి పల్ కమిషనర్, నాగారం పేరున డీడీ రూపంలో లేదా నగదు రూపంలో వేలం పాట జరిగే రోజు ఉదయం11.30 గంటలలోపు కార్యాలయంలో చెల్లించాలని ఆయన సూచించారు.

కొనుగోలు కేంద్రాల వద్ద ఏర్పాట్లు పక్కాగా ఉండాలి

సమావేశంలో మాట్లాడుతున్న అదనపు కలెక్టర్ విజయేందర్ రెడ్డి

ధాన్యం కొనుగోళ్లపై అధికారులతో అదనపు కలెక్టర్ సమీక్ష

మేడ్చల్ కలెక్టరేట్, మార్చి 26: ధాన్యం కొనుగోలు కేంద్రాల వద్ద రైతులు ఇబ్బందులు పడకుండా పక్కాగా ఏర్పాట్లు చేయాలని జిల్లా అదనపు కలెక్టర్ విజయేందర్ రెడ్డి అధికారులను ఆదేశించారు. కలెక్టరేట్‌లో బుధవారం యాసంగి 2024-25 కాలానికి సంబంధించి ధాన్యం సేకరణపై పౌరసరఫరాల జిల్లా మేనేజర్ సుగుణ బాయి, వ్యవసాయ విస్తరణ అధికారి చంద్రకళ, జిల్లా కోపరేటివ్ అధికారి వెంకటరెడ్డి, సొసైటీ చైర్మన్లు, రైస్ మిల్లుల యజమానులు, ధాన్యం సేకరణ కేంద్రాల ఇన్‌చార్జులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ వడ్లను తేమ, తాలు, దుమ్ము లేకుండా తూర్పారబట్టి, ఆరబెట్టి కొనుగోలు కేంద్రాలకు తీసుకువచ్చేలా రైతులను చైతన్యం చేయాలని అధికారులను ఆదేశించారు. ఇతర రాష్ట్రాల నుంచి ధాన్యం జిల్లాలోని కొనుగోలు కేంద్రాలకు రాకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. రైస్ మిల్లుల యజమానులను సన్నవడ్ల దిగుమతుల సమయంలో జాగ్రతలు పాటించి వాటిని ప్రత్యేక లాట్లు వేసి ప్రత్యేక రిజిస్టర్‌ను ఏర్పాటు చేసుకోవాలని అన్నారు. రైస్ మిల్లుల వద్ద వడ్లు దింపే సమయంలో రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూసుకోవాలని చెప్పారు.రైతు తమ ధాన్యం అమ్మిన 48 గంటల్లో నేరుగా వారి ఖాతాల్లో డబ్బులు జమచేయడం జరుగుతుందని పేర్కొన్నారు.

'ఉగాది ఆనందోత్సవం' బ్రోచర్ ఆవిష్కరణ

రామంతాపూర్ ,మార్చి 26 : ఉగాది పండుగను పురస్కరించుకొని ఉగాది ఆనందోత్సవం పేరిట ఆనంద్ జ్యోతి ఆధ్వర్యంలో పూర్వ విద్యార్థులు వివిధ రంగాల్లో విశేష సేవలు అందించిన వారికి సేవారత్న అవార్డులు ఇవ్వనున్నట్లు స్కూల్ చైర్మన్ కనిగిరి సత్యనారాయణ ప్రసాద్ తెలిపారు. బుధవారం శ్రీనివాసపురంలోనితన కార్యాలయంలో బ్రోచర్‌ను విడుదల చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఈ ఉత్సవం ఈనెల 30న సాయంత్రం 4 గంటలకు శ్రీనివాసపురం కమిటీ హాల్‌లో నిర్వహిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా రామంతాపూర్, హబ్సిగూడ కార్పొరేటర్లు బండారి వెంకట శ్రీవాణి, చేతన హరీశ్ హాజరవుతారన్నారు.

యువత చెడు అలవాట్లకు దూరంగా ఉండాలి

శామీర్‌పేట: యువత చెడు అలవాట్లకు దూ రంగా ఉండాలని జినోమ్ వ్యాలీ ఎస్ఐ ప్రత్యూష రెడ్డి అన్నారు.లాల్‌గడి మలక్‌పేట్ పంచాయతీ వద్ద బుధవారం ప్రగతి మహావిద్యాలయ పాఠశాల ఎన్ఎస్ఎస్ విద్యార్థులు మద్యపానం అనర్థాలపై నాటకరూపంలో అవగాహనకల్పించారు. కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ బి.శోభారాణి, కానిస్టేబుల్ లక్ష్మణ్, శ్రీశై లం, నిఖిత, నాయకులు పాండు, ఎన్ఎస్ఎస్ విద్యార్థులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

2న రేణుకాఎల్లమ్మ ల్యాణం

కీసర, మార్చి 26: కీసరలోని పెద్దమ్మ ఆలయంలో ఏప్రిల్ 2న ఉదయం 11గంటలకు పెద్దమ్మ పెద్దిరాజు శ్రీ రేణుకాఎల్లమ్మ తల్లి కల్యాణోత్సవాన్ని నిర్వహిస్తున్నట్లు కీసర ముదిరాజ్ సంఘంవారు ఒకప్రకటలోతెలిపారు.

సర్టిఫికెట్ కోర్సులకు దరఖాస్తుల ఆహ్వానం

ఉస్మానియా యూనివర్సిటీ: ఉస్మానియా యూనివర్సిటీ క్యాంపస్‌లోని దుర్గాబాయ్ దేశముఖ్ మహిళా సభ (డీడీఎంఎస్) లిటరసీ హౌజ్లో వివిధ సర్టిఫికెట్ కోర్సులకు దరఖాస్తుల ను ఆహ్వానిస్తున్నట్లు అధికారులు ఒక ప్రకటనలో తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వ సర్టిఫికెట్ కోర్సులైన ఎంఎస్ ఆఫీస్ ఇంటర్నెట్, ట్యాలీ ప్రైమ్, బ్యూటీషియన్ కోర్సులతో పాటు స్పోకెన్ ఇంగ్లీష్ అండ్ కెరీర్ గైడెన్స్, పైథాన్, టైలరింగ్, డిజైనర్ బ్లౌజెస్, డ్రెస్ డిజైనింగ్, మగ్గం వర్క్, జూట్ బ్యాగ్ మేకింగ్, హ్యాండ్ ఎంబ్రాయిడరీ, తదితర కోర్సుల్లో అన్ని వయసుల వారి నుంచి దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు చెప్పారు. వేసవి నేపథ్యంలో ఏడేళ్లు పైబడిన పిల్లలకు పాట్ పెయింటింగ్, గ్లాస్ పెయింటింగ్, డిజైనర్ పేపర్ బ్యాగ్స్, ఫ్యాబ్రిక్ పెయింటింగ్, యోగా, ఫ్లవర్ మేకింగ్, జ్యువెలరీ మేకింగ్, తదితర కోర్సులను అందిస్తున్నట్లు వివరించారు. ఈ కోర్సుల్లో చేరేందుకు ఆసక్తి ఉన్న వారు వచ్చే నెల 6లోగా దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. ఈ కోర్సులు విద్యార్థులు, నిరుద్యోగ యువత, గృహిణిలకు ఉపయుక్తంగా ఉంటుందన్నారు. సీట్లు పరిమితమని, ముందుకు వచ్చిన వారికి ప్రథమ ప్రాతిపదికన సీట్లు కేటాయిస్తామన్నారు. కోర్సుల్లో చేరేందుకు ఎటువంటి వయోపరిమితి లేదని , కోర్సులను విజయవంతంగా పూర్తి చేసిన వారికి సర్టిఫికెట్లు అందజేస్తామని చెప్పారు. వివరాలకు 6281139282లో సంప్రదించాలన్నారు.

ఎంబీఏ పరీక్షా ఫలితాలు విడుదల

ఉస్మానియా యూనివర్సిటీ పరిధిలోని ఎంబీఏ కోర్సుల పరీక్షా ఫలితాలను విడుదల చేసినట్లు ఓయూ కంట్రోలర్ ఆఫ్ ది ఎగ్జామినేషన్స్ ప్రొఫెసర్ శశికాంత్ ఒక ప్రకటనలో తెలిపారు. గత నెలలో నిర్వహించిన ఎంబీఏ మొదటి సెమిస్టర్ రెగ్యులర్ పరీక్షల ఫలితాలను విడుదల చేసినట్లు చెప్పారు. ఈ ఫలితాలను ఓయూ వెబ్సైట్ www. osmania. ac. in లో చూసుకోవాలని సూచించారు.

ఓరియంటల్ లాంగ్వేజెస్ కోర్సుల పరీక్షా తేదీల ఖరారు

ఉస్మానియా యూనివర్సిటీ పరిధిలోని ఓరియంటల్ లాంగ్వేజెస్ కోర్సుల (ఓఎల్‌సీసీ, పీడీసీ, బీఏ లాంగ్వేజెస్, ఎంఏ లాంగ్వేజెస్) పరీక్షా తేదీలను ఖరారు చేసినట్లు ఓయూ కంట్రోలర్ ఆఫ్ ది ఎగ్జామినేషన్స్ ప్రొఫెసర్ శశికాంత్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ కోర్సుల వార్షిక పరీక్షలను వచ్చే నెల 17 నుంచి నిర్వహించనున్నట్లు ప్రకటించారు. పరీక్ష తేదీల పూర్తి వివరాలను ఓయూ వెబ్సైట్ లో చూసుకోవాలని సూచించారు.

రేషన్ కార్డుల జారీలో జాప్యం వద్దు

అడ్డగుట్ట, మార్చి 26: కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీ ప్రకారం అర్హులైన లబ్ధిదారులందరికీ రేషన్ కార్డులను సకాలంలో అందించకుండా తీవ్ర జాప్యం చేస్తుందని సీపీఐ సికింద్రాబాద్ కార్యదర్శి కాంపల్లి శ్రీనివాస్ అన్నారు. బుధవారం అడ్డగుట్టలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ... కాంగ్రెస్ ప్రభుత్వం రేషన్ కార్డులను అందించకుండా రాజీవ్ యువ వికాసం పథకాన్ని ప్రారంభించడం సరైనది కాదని అన్నారు. రేషన్ కార్డు లేకుండా సదర్ పథకానికి పేద, మధ్యతరగతి ప్రజలు ఎలా దరఖాస్తు చేసుకుంటారో ప్రభుత్వం ఒక్కసారి పునరాలోచించాలని అన్నారు. ఇదిగో ఇస్తాం.. అదిగో ఇస్తాం అంటూ.. ప్రభుత్వం కాలయాపన చేస్తుందని అన్నారు. ఇప్పటికైనా పేదల సంక్షేమాన్ని దృష్టిలో పెట్టుకొని ప్రభుత్వం సాధ్యమైనంత త్వరగా రేషన్ కార్డులను జారీ చేయాలని ఆయన కోరారు.

ఘనంగా వ్యవస్థాపక దినోత్సవం

బోడుప్పల్,మార్చ్26: కేంద్రీయ ఔషధ,సుగంధ మొక్కల పరిశోధన సంస్థ 66వ వ్యవస్థాపక దినోత్సవాన్ని బోడుప్పల్లోని సంస్థ పరిశోధనా కేంద్రంలో బుధవారం ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా రైతులకు, ఫార్మసీ విద్యార్థులకు పరిశోధనా కేంద్రంలో విజ్ఞాన సందర్శన ద్వారా ఔషధ, సుగంధ మొక్కల పెంపకం, ప్రాసెసింగ్, నాణ్యత,మార్కెటింగ్ అవకాశాలపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో ముఖ్య శాస్త్రవేత్త, ఇన్‌చార్జి జీడీ కిరణ్ బాబు మాట్లాడుతూ బంజరు భూముల్లో ఔషధ,సుగంధ మొక్కల సాగుతో అధిక లాభాలు పొందవచ్చునని రైతులకు సూచించారు.

వేర్వేరు చోట్ల ఐదుగురు అదృశ్యం

జవహర్‌నగర్,మార్చి 26: మహిళ అదృశ్యమైంది. ఈ ఘటన జవహర్‌నగర్ పోలీస్‌స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. ఎస్‌హెచ్‌వో సైదయ్య కథనం ప్రకారం... కార్పొరేషన్ పరిధి గబ్బిలాల్‌పేటలో కొత్తపల్లి యాదగిరి, భార్య మంజుల, ఇద్దరు పిల్లలతో కలిసి నివసిస్తున్నారు. కొంత కాలంగా మంజుల (46) మనసిక వ్యాధితో బాధపడుతూ ఇంటి వద్దనే ఉంటుం ది. ఈ నెల 20న కుటుంబసభ్యులు పని నిమిత్తం బయటకు వెళ్లారు. ఇంటికి వచ్చిన కుమార్తె ఇందుమతికి తల్లి కనిపించలేదు. దీంతో ఆమె ఆచూకీ కోసం వెతికినా సమాచారం లభించలేదు. కుటుంబసభ్యుల ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

మంజుల(ఫైల్)

- **జవహర్‌నగర్** పోలీస్‌స్టేషన్ పరిధిలోని అంబేద్కర్‌నగర్‌లో రాజస్థాన్‌కు చెందిన యాదవ్‌సింగ్ పర్మార్(32) అద్దె ఇంట్లో స్నేహితులతో కలిసి నివసిస్తున్నారు. ఈనెల 10న రాజస్థాన్‌కు వెళుతున్నానని కుటుంబసభ్యులకు చెప్పి వెళ్లాడు. ఈనెల 23న అతనికి ఫోన్ చేయగా స్పందించలేదు. దీంతో యాదవ్‌సింగ్ పర్మార్ ఆచూకీ కోసం వెతికినా సమాచారం లభించలేదు. ఈ మేరకు కుటుంబసభ్యులు పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

యాదవ్‌సింగ్ పర్మార్(ఫైల్)

- **నేరేడ్‌మెట్:** వృద్ధురాలు అదృశ్యమైంది. ఈ ఘటన నేరేడ్‌మెట్ పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగింది. ఎస్సై సైదులు కథనం ప్రకారం.. వినాయకనగర్‌లో నివాసం ఉంటున్న బరుగు లక్ష్మ మ్మ (82). ఈనెల 24న ఇంటినుంచి బయటకు వెళ్లింది. ఇప్ప టి వరకు ఇంటికి చేరుకోలేదు. ఆమె కోసం వెతికినా ఆచూకీ లభించలేదు. కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరు పోలీసులు కేసు నమోదు చేసుకొని విచారిస్తామని తెలిపారు.

బరుగు లక్ష్మమ్మ (ఫైల్)

- **మేడ్చల్:** వివాహిత అదృశ్యమైన ఘటన మేడ్చల్ పోలీస్‌స్టేషన్ పరిధిలోని కండ్లకోయలో జరిగింది. పోలీసుల కథనం ప్రకారం...మధ్యప్రదేశ్‌కు చెందిన సౌరబ్ మెహ్రా, సంగీత పటేల్ గుండ్లపోచంపల్లి మున్సిపాలిటీ కండ్లకోయలో నివాసం ఉంటున్నారు. ఈనెల20న ఉదయం సౌరబ్ పనికి వెళ్లి, రాత్రి 9 గంటలకు తిరిగి ఇంటికి వచ్చేసరికి సంగీత కన్పించలేదు. దీంతో ఆయన బంధువులు, స్నేహితుల వద్ద వాకబు చేశాడు. పరిసర ప్రాంతాల్లో వెతికాడు. అయినా ఫలితం లేకపోవడంతో బుధవారం మేడ్చల్ పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. ఈ మేరకు పోలీసులు కేసు నమోదు చేసి, దర్యాప్తు చేస్తున్నారు.

సంగీత పటేల్(ఫైల్)

- **పీర్జాదిగూడ:** వ్యక్తి అదృశ్యమైన సంఘటన మేడిపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. పోలీసుల కథనం ప్రకారం..శ్రీకాకుళంకు చెందిన పాపారావు(35) తన భార్యతో కలిసి నగరానికి వచ్చి బోడుప్పల్ న్యూభవానీనగర్‌లో నివాసం ఉంటూ సెంట్రింగ్ పని చేసుకుంటున్నాడు. ఈనెల 6న ఇంటి నుంచి బయటకు వెళ్లి తిరిగి రాలేదు.ఆచూకీ కోసం వెతికినా ఫలితం లేక పోవడంతో మేడిపల్లి పోలీసులకు ఫిర్యాదు చేశారు. నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.